## మూఢనమ్మకాలను నమ్మకండి...


3లో


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 128 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 05 మే 2026


## రైతు వేదికల్లో ఘనంగా రైతు వారోత్సవాలు


3లో



## తమిళనాడు కొత్త చరిత్ర
# ఆవిష్కృతం

● ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం ● అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్ పార్టీ ● మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా టివికె ● ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు ● తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం ● ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి

● పెద్దగా ప్రభావం చూపని బిజెపి నేతలు

**చెన్నై,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుండా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా మిగతా2లో...



## ఐదు రాష్ట్రాల్లో
# చారిత్రక ఎన్నికలు

● భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు ● భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు ● బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి ● గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం ● అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం ● తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా ● బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ

**న్యూఢిల్లీ,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. మిగతా2లో...

## కేరళలో రేవంత్ ప్రచారం
# పనిచేసింది

● వ్యూహాత్మకంగా ప్రచార సరళి ● కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ గౌడ్ తదితరుల ప్రశంసలు



**హైదరాబాద్,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించింద న్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు మిగతా2లో...



## ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

- ఎన్‌డిఎ విజయంపై పవన్ అభినందనలు

**అమరావతి,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్పును తమ తీర్పు ద్వారా స్పష్టంగా తెలియజేశారని పేర్కొన్నారు. అస్సాం, మిగతా2లో...

## ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్


2లో



## రైతులను మోసం
# చేస్తున్న కాంగ్రెస్

- కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం
- శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ
- సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

**సంగారెడ్డి,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు వచ్చి మోసం చేశారని విమర్శించారు.రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు మిగతా2లో...

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

- ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా మిగతా2లో...

## తెలంగాణలోనూ
# ఇక బిజెపి ఖాయం

● ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టు
● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు



**హైదరాబాద్,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్):** తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి మిగతా2లో...

## బెంగాల్ గెలుపుతో
# విపక్షాల్లో వణుకు

● తెలంగాణలోనూ బిజెపి గెలుపు తథ్యం ● అత్యంత ప్రతిష్టాత్మకంగా 10న ప్రధాని సభ:ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**హనుమకొండ,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్)**: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన ఘన విజయం తర్వాత విపక్షాల్లో వణుకు మొదలైందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. హనుమకొండలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. 2028 అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న హైదరాబాద్ వస్తున్నారని చెప్పారు. లక్ష మందితో ఈ భారీ సభ అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా జరగనుందన్నారు.

మిగతా2లో...

# తమిళనాడు కొత్త చరిత్ర ఆవిష్కృతం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుదుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్‌లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా




మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోందిఅయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవ రూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

- **తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం**
- **టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్**



**హైదరాబాద్,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్) :** ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు. తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు. మార్పు అనేది సమాజానికి సహజమని, తమిళ ప్రజల చైతన్యం తెలంగాణలో కూడా కనిపిస్తుందని ఆమె విశ్లేషించారు. కవిత మాటలు అధికార పక్షాలకు సవాలు విసిరేలా ఉండటమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆమె తన పార్టీ పాత్రను ఎంత కీలకంగా భావిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన వేళ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవిత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్న ఎన్డీఏకు ఈ సందర్భంగా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొన్ని సంవత్సరాలుగా కృషి చేశారని, ఇప్పుడు దానికి ఫలితం దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వం లో పశ్చిమ బెంగాల్ ఉంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సురక్షితంగా ఉంటామన్న విశ్వాసంతోనే ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని పవన్ అన్నారు. ఈ భారీ విజయానికి భాగస్వాములైన మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మరోమారు విజయాన్ని సాధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్.ఆర్.కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికీ పవన్ అభినందనలు తెలిపారు. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే మంచి విజయాన్ని సాధించిన విజయ్‌ను మనసారా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే- బీజేపీ కూటమి పోరాటం బలంగా సాగిందని, అదే విధంగా కేరళంలోనూ మెజారిటీ ఓటర్లు మార్పునే కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ నాయకత్వానికి కూడా డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల పోరాటంలో విజయం సాధించిన అందరికీ పవన్ కల్యాణ్ పేరుపేరున శుభాభినందనలు తెలియజేశారు.

# బెంగాల్ గెలుపుతో విపక్షాల్లో వణుకు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో కూడా ఎస్ఐఆర్ అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. 'వచ్చే రెండు రోజులు కేసీఆర్‌కు టీవీని దూరంగా ఉంచండి, లేదంటే ఆయనకు గుండెపోటు వచ్చే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. కొందరికి పార్టీలు పెట్టడం, డబ్బులు వసూలు చేయడం బిజినెస్‌గా మారిందని, కేసీఆర్‌తో ఎలాంటి పొత్తులూ ఉండన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండేళ్లు నాన్చి సీబీఐకి అప్పగించారు. సీబీఐ తన పని తాను చేసుకుపోతుంది. తెలంగాణలో ఆస్తులు అమ్ముకుంటే తప్ప ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి పనుల గురించి ఏం మాట్లాడతాం. సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ అంటున్నారు.. వాస్తవానికి ఆ బియ్యం ఇస్తుంది నరేంద్ర మోదీనే. కేసీఆర్ పెట్టిన పంగనామాలను రేవంత్ రెడ్డి కంటిన్యూ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని అన్నారు.

# కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించింది. ఈ విజయం వెనక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. యూడీఎఫ్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కేరళ సీఎం విజయన్‌పై.. రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడం తోపాటు లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో రేవంత్‌రెడ్డి వివరించారన్నారు. ఒక్క డైలాగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల దశను మార్చారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కొనియాడారు. ఆయన బ్రాండ్ కేరళలో ఉపయోగపడిందన్నారు. విజయన్ టైం అయిపోయిందని రేవంత్ ముందే చెప్పారని గుర్తు చేశారు. కేరళ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు పార్టీ అభ్యర్థుల విజయాలకు దోహదపడ్డాయన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ రాష్ట్ర ప్రజలను తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేరళ ప్రజలకు వివరించారన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి.వర్షాల తీవ్రత ఎక్కు వగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకో వాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందు బాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

# తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఏంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

# దళపతి విజయ్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు



**అమరావతి,మే 4 (పిసిడబ్ల్యూన్యూస్) :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత, దళపతి విజయ్ గెలుపొందడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. దళపతి విజయం సాధించడంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తమిళ ప్రజలకు సేవ చేసే దిశగా విజయ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చంద్రబాబు కోరారు. 'తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో విజయ్‌కు లభించిన అద్భుత విజయం పట్ల వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేసేందుకు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఆ రాష్ట్ర ప్రజల పురోగతి, శ్రేయస్సుకు అర్థవంతంగా తోడ్పడేందుకు విజయ్ చేస్తున్న కృషికి సంపూర్ణ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు.

# రైతు వేదికల్లో ఘనంగా రైతు వారోత్సవాలు

**మట్టి ఆరోగ్యం రైతు అభివృద్ధికి కీలకం**

**సోయిల్ హెల్త్ కార్డులతో పంట దిగుబడుల పెంపు**

**రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై మార్గనిర్దేశం**





**కల్లూరు, మే 4 (పిసిడబ్ల్యూన్యూస్) :** మండలంలోని రైతు వేదికల్లో రైతు వారోత్సవాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయని మండల వ్యవసాయ అధికారి రూప తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా సోయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యత, వాటి ద్వారా పంట దిగుబడులను ఎలా మెరుగుపరుచుకోవచ్చో వివరించారు. మట్టి ఆరోగ్యం బాగుంటేనే మంచి దిగుబడి సాధ్యమవుతుందని అధికారులు సూచించారు.అదేవిధంగా, శాస్త్రీయ విధానాల్లో మట్టి నమూనాలను ఎలా సేకరించాలో ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. సరైన విధంగా మట్టి నమూనాలు సేకరించడం ద్వారా భూమిలో ఉన్న పోషకాలు, లోపాలు సులభంగా గుర్తించవచ్చని నిపుణులు తెలిపారు. అర్హత కలిగిన రైతులకు సోయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేసి, వాటిని ఎలా ఉపయోగించుకోవాలో కూడా వివరించారు. సమగ్ర పోషక నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎరువులను సమతులంగా వినియోగించడం, సేంద్రీయ మరియు రసాయన ఎరువులను సమన్వయంతో ఉపయోగించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ నిపుణులు సూచించారు. రైతులు అనవసరంగా అధిక ఎరువులు వాడకుండా శాస్త్రీయ సిఫార్సులను అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు నిపుణులు పాల్గొని రైతులకు పలు సూచనలు అందించారు. కల్లూరు మండలంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నారు. రైతు వారోత్సవాలు రైతులకు ఉపయోగకరంగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**





**ములుగు ప్రతినిధి మే 04-2026(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారుప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయి లో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన

**మెగా రైతు మేళాలో పాల్గొని విజయవంతం చేయాలి: నడికూడ ఏఓ జైసింగ్**



**నడికూడ, మే 4(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా - 2026" కార్యక్రమం హనుమకొండలోని ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్ మైదానంలో నేటి నుండి 07 వ తేదీ వరకు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు నిర్వహించబడుతుందని నడికూడ మండలం ఏ ఓ జైసింగ్ తెలిపారు.ఈ మేళాలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, కొత్త విత్తన రకాలు, ఎరువులు, పంటల సంరక్షణ పద్ధతులు, యాంత్రీకరణపై ప్రదర్శనలు మరియు వ్యవసాయ నిపుణుల సూచనలు-సలహాలు రైతులకు అందుబాటులో ఉంటాయి.నడికూడ మండలం నుండి రైతుల సౌకర్యార్థం ప్రతి రోజు ఈ కార్యక్రమానికి రెండు బస్సులు ఏర్పాటు చేయబడినవి మరియు వాటి ప్రారంభ స్థలము నుండి రోజు ఉదయం 8 గంటల 40 నిమిషములకు ఈ బస్సులు బయలుదేరునని తెలిపారు.బస్సుల షెడ్యూల్ వివరాలు 5 వ తేదీ -బస్సు -1 ముస్త్యాలపల్లి నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది. బస్సు-2 నార్లాపూర్ నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది.6 వ తేదీ బస్సు -1 చౌటుపర్తి నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది.బస్సు-2వరికోల్ నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది.7 వ తేదీ బస్సు-1 నడికూడ నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది. బస్సు-2 చర్లపల్లి నుండి బయలుదేరి వివిధ గ్రామాలను కలుపుకొని వెళుతుంది.ఈ బస్సులు సంబంధిత గ్రామాల నుండి రైతులను మేళా ప్రాంగణానికి తీసుకువెళ్లి తిరిగి తీసుకు రావడానికి అందుబాటులో ఉంటాయి. మరిన్ని వివరాలకు మీకు సంబంధించిన క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని కోరారు నడికూడ మండలంలోని రైతు సోదర-సోదరీమణులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ శాఖల అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెగా రైతు మేళాకు హాజరై ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవలసిందిగా మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అయన కోరారు.

# చిలుకోయలపాడులో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం





**విద్యార్థులను అభినందించిన గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న**

**సీరోల్,మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదో తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిలుకోయలపాడు గ్రామానికి చెందిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సాధించిన మార్కులు వేల్పుల గణేష్ 600 గాను 569, జోగి రామ్ చరణ్ 600కు గాను 550, నాగటి విష్ణువర్ధన్ 600కు గాను 549, గూగుల్ కుమారి 600 కు గాను 503 మార్కులు , గూగుల్ తేజస్విని 500 గాను 470 మార్కులు విద్యార్థులు సాధించి ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిభావంతులైన విద్యార్థులకు శాలువాలు, పుష్పగుచ్చాలు అందజేసి స్వీట్ ను పంచి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ, గ్రామానికి పేరు తీసుకొచ్చిన విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కష్టపడి చదివితేనే విజయాలు సాధ్యమవుతాయని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను అందుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విజయంపై ఆనందం వ్యక్తం చేసి, మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు,సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు మేకల సైదులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భానుడి..భగ...భగ..

- ప్రజలకు దాహుర్తి తీరుస్తున్న నూక సురేష్ కుమార్..
- వేసవికాలం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..
- ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న సాయి గీత కిరాణం యజమాని..



**పరకాల, మే 4 (పిసీడబ్ల్యూ న్యూస్):**పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లో సాయి గీతా కిరాణం యజమాని నూక సురేష్ కుమార్ భానుడు భగభగ మండుతున్నాడు ప్రజలకు దాహుర్తి తీర్చాలని నేపథ్యంలో ఏప్రిల్ నెల ప్రారంభం నుండి నేటి వరకు అంగడి బజార్ నుండి వెళ్లే ప్రజలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు ప్రతిరోజు అంగడి బజార్ కు వెళ్లే ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతున్నది దంచి కొడుతున్న ఎండలను చూసి ప్రజల పై ప్రేమతో మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేస్తున్న సాయి గీత కిరాణం యజమాని సురేష్ కుమార్ ను పలువురు అభినందిస్తూ దీవిస్తున్నారు. ఒకవైపు పక్క వారికే సహాయం చేయని ఈ రోజులలో మండుతున్న ఎండలను చూసి సాయి గీతా కిరాణం యజమాని అంగడి బజార్ నుండి వెళ్లే ప్రతి ఒక్కరికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం చాలా గొప్ప గర్వకారణమని కొనియాడుతున్నారు.

# మూఢనమ్మకాలను నమ్మకండి...

- భూత వైద్యుల చేత మోసపోకండి: డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)





**జమ్మికుంట,మే 4 (పిసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నుండి శ్రీరాములపల్లి , మడిపల్లి కి వెళ్లే మూడు దారులలో ఆదివారం అర్ధరాత్రి భూత వైద్యులచే స్టార్ ఆకారంలో ముగ్గు పోసి పసుపు కుంకుమ, నిమ్మకాయలు, న్యూస్ పేపర్ తో మనిషి ఆకారంలో తయారు చేసిన బొమ్మ. ఒక రూపాయి బిళ్ళ , ముగ్గు పోసి పూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతంలో నుండి వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురై ఘటన స్థలం చూసి భయంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికులసమాచారం అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అశాస్త్రీయమైన పద్ధతులను అవలంబిస్తూ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలకు గురైన పేద, మధ్యతరగతి వారు భూత వైద్యులను ఆశ్రయించి వారికి వేలాది రూపాయల డబ్బులు చెల్లించి ఇలాంటి చేతబడులు కూడళ్ల వద్ద దింపి పోయడాలు చేయడం అజ్ఞానమని అన్నారు. ఆర్థిక పరిస్థితులు బాగు లేకుంటే కష్టించి పనిచేస్తే డబ్బులు వస్తాయని, అనారోగ్యానికి గురైతే శాస్త్రీయ పద్ధతులలో హాస్పిటల్స్ కెళ్ళి డాక్టర్లకు చూపించుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు.ఇలాంటి ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలకు ప్రజలు భయపడకూడదని నిర్భయంగా బ్రతికే విధంగా జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పేపర్ తో తయారు చేసిన బొమ్మను కాల్చి, కట్ చేసిన నిమ్మకాయలను అక్కడినుండి తీసివేసి, ముగ్గు, పసుపు కుంకుమ చల్లిన ఆనవాళ్లను నీటితో శుభ్రం చేశారు.

# పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

**పరకాల, మే 04 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, వరంగల్ రూరల్ ఆదేశాల మేరకు ఈ వేలం తేదీ: 06-05-2026 (బుధవారం), ఉదయం 9:00 గంటలకు పరకాల ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్వహించబడుతుంది.వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు సంబంధిత వాహనాల అప్‌సెట్ ధరపై 50% మొత్తాన్ని డిపాజిట్‌గా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు.అభ్యర్థులు వేలానికి ముందు వాహనాలను పరిశీలించి, నియమ నిబంధనలను తెలుసుకుని పాల్గొనాలని అధికారులు సూచించారు.

# పదవితో బాధ్యతలు మరింత పెరిగాయి

- ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు: బుర్ర దేవేందర్ గౌడ్



**పరకాల, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై డీసీసీ ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేసిన వారిని ప్రోత్సహించే సంప్రదాయం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ వేదికగా నిరంతరం పోరాడతానని తెలిపారు. పార్టీ ఆశయాలు, సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచారని, వారి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని బుర్ర దేవేందర్ గౌడ్ తెలిపారు.

# పరకాల ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం



**పరకాల, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం దాదాపు 27 అప్లికేషన్లు అందినట్లు ఆర్డిఓ నారాయణ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజావాణి ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి, త్వరితగతిన పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారినీ కలిసిన లచ్చిరాంనాయక్



**మహబూబాబాద్ జిల్లా మే 4(పి.సి.డబ్ల్యూ న్యూస్):** విద్యాశాఖాధికారి (డిఇఓ) గా వచ్చిన సత్యనారాయణమూర్తి ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లాఅధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాంనాయక్, సంఘ నాయకులు వాంకుడోత్ బాలాజీ నాయక్ , బానోత్ శంకర్ నాయక్ , మందుల శ్రీరాములు, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.

# ఎలుకల మందు త్రాగి వ్యక్తి మృతి

## - సీరోల్ ఎస్ఐ గండ్ర సంతోష్



**సీరోల్,మే 4(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం లోచింతపల్లి గ్రామానికి దిరావత్ తండా కు చెందిన భూక్య దేవేందర్, 35 సంవత్సరాలు అనే వ్యక్తి ఐదు రోజుల క్రితం తన ఇంట్లోనే కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో ఉన్నటువంటి ఎలుకల మందును తాగి చికిత్స పొందుతూ సోమవారం రోజున ఉదయం ఐదు గంటలకు మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సీరోల్ ఎస్సై గండ్ర సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

# బీజేపీ విజయోత్సవాలు: తిమ్మాపూర్‌లో హర్షాతిరేకం



**తిమ్మాపూర్,మే04(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని తిమ్మాపూర్ మండలంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ నాయకత్వంలో నుస్తులాపూర్ స్టేజి వద్ద కార్యకర్తలు భారీగా చేరుకుని టపాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతున్నదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్‌లో వచ్చిన ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త మలుపుకు నాంది పలికారన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటూ బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన అభిప్రాయపడ్డారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీకి విజయాన్ని అందించిన ఓటర్లందరికీ తిమ్మాపూర్ మండల బీజేపీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విభజన వాదులకు ఎన్నికల ఫలితాలే గుణపాఠం: బండి సంజయ్...







**కరీంనగర్,మే4(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దేశాన్ని ఉత్తరాదిదక్షిణాది అంటూ విభజించే ప్రయత్నాలు చేస్తున్నవారికి తాజా ఎన్నికల ఫలితాలు గుణపాఠంగా నిలిచాయని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై విమర్శలు చేశారు. కరీంనగర్‌లో జరిగిన పీఎంజే జువెలర్స్ దోపిడీ ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, బాధితులకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారని చెప్పారు. ఘటన దారుణమని పేర్కొంటూ, భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అయితే శాంతిభద్రతల అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఘటనకు తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల త్యాగాల వలన పార్టీ బలపడిందని, తెలంగాణలో కూడా త్వరలోనే బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అక్రమంగా దేశంలోకి చొరబడిన వారికి ఓటు హక్కు ఇవ్వడం సరికాదని పేర్కొన్న ఆయన, అలాంటి వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించడం తప్పేమీ కాదన్నారు. విభజన వాదాలకు ప్రజలు ఎన్నికల ద్వారా గట్టి సమాధానం ఇస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

# నీలం వెంకన్న కుటుంబానికి ప్రభుత్వపరంగా సహాయం అందేలా చూస్తాం

- ప్రకృతి వైపరీత్యాలను కూడా ఆ రాజకీయం చేస్తున్న పాపిష్టి ప్రతిపక్షం
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్



**కురవి మే 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రైతన్నలకు ఎలాంటి ఇసుమంత ఇబ్బంది రాకుండా చూసుకుంటామాని. రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన అజెండా. ప్రజల చేత తిరస్కరించబడిన వారితో చెప్పించుకోవాల్సిన దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రప్రభుత్వం లేదని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ తెలిపారు. సూదనపల్లి లో పిడుగుపాటుతో మృతిచెందిన నీలం వెంకన్న కుటుంబానికి ప్రభుత్వపరంగా వచ్చే ప్రతి సహాయం వేగంగా అందేలా చూస్తాం. బిఆర్ఎస్ పై మండిపడ్డ ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్. మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో నీలం వెంకన్న మృతదేహాన్ని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సందర్శించి నివాళులర్పించి, కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండులో ప్రయాణికులకు ,ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ

- మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ
- ప్రారంభించిన డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య కాంత్



**కల్లూరు, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య కాంత్ అన్నారు. సోమవారం కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఓఆర్ఎస్ పాకెట్ల, టెక్నో అధినేత నాగిరెడ్డి దంపతులు సహకారంతో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం కల్లూరు బస్టాండులో ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా 24 గంటలు వేసవి కాలం మొత్తం అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ వేసవి తాపాన్ని తగ్గించి శరీరాన్ని వడదెబ్బ నుంచి కాపాడడానికి ఆర్టిసి ప్రయాణికులు, సిబ్బంది యొక్క అవసరార్థం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు ప్రయాణం చేసే సమయంలో ఎండ వేడిమికి వడదెబ్బ నుంచి ఉపశమనం పొందడానికి వడదెబ్బ లక్షణాలు ఉన్నవారు త్వరగా కోలుకోవడానికి ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ ని లీటర్ నీళ్లలో కలిపి సేవించడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయి అని తెలిపారు. శరీరం కోల్పోయిన నీటిని, లవణాలను భర్తీ చేసి వడదెబ్బ నుంచి కాపాడుతుంది అని వారు తెలిపారు. విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# రైతు మృతి... ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి
- సరైన పరిహారం ప్రకటించాలని ఆమె డిమాండ్
- మృతుడి కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్





**మహబూబాబాద్, మే 04:(పి.సి. డబ్ల్యూ న్యూస్):** కురవి మండలం సూదనపల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో పిడుగుపాటుకు దివ్యాంగ రైతు వెంకన్న (45) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణించడంతో గ్రామంలో దుఃఖ ఛాయలు అలుముకున్నాయి. వెంకన్న మృతదేహాన్ని మహబూబాబాద్ మార్చురీలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్ వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ ఘటనకు ప్రధాన కారణం. సమయానికి వడ్ల కొనుగోలు చేసి ఉంటే ఈ ప్రాణనష్టం తప్పేదే" అని విమర్శించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, సరైన పరిహారం ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వ్యక్తిగతంగా తక్షణ సహాయంగా పదివేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# కల్లూరులో ఉచిత మజ్జిగ పంపిణీ... ప్రజల దాహం తీర్చిన కాంగ్రెస్ నాయకులు




**కల్లూరు, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని అరోమా కాఫీ షాప్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రతిరోజూ మధ్యాహ్నం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండుతున్న వేసవి వేడిలో ప్రజలకు చల్లదనం అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి దాతలుగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి వారి దంపతులు వ్యవహరించారు. వారి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, కౌన్సిలర్లు 3వ వార్డు సుధారాణి, 11వ వార్డు లక్ష్మీ కొండలరావు, 16వ వార్డు ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్, దారావత్ రవి, ధారావత్ వాసు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చే ఈ కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన పొందుతోంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని స్థానికులు ఆకాంక్షించారు.

# పురపాలక కమిషనర్‌గా సి.హెచ్.రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ







**కల్లూరు, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా సి.హెచ్.రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న రామదుర్గా రెడ్డి నల్గొండ జిల్లా దేవరకొండకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ సి.హెచ్.రాజశేఖర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పట్టణంలో ఉన్న అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ , వార్డు కౌన్సిలర్స్ ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, సిబ్బంది వారికి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, జిల్లా యువజన నాయకులు ధరావత్ రవికుమార్ పాల్గొన్నారు.

# కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలి

**మెగా రైతు మేళాను జిల్లా రైతులు వినియోగించుకోవాలి**

**అధిక లాభాలు కలిగిన వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపే విధంగా అవగాహన కల్పించాలి**

**వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్‌ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహబరీష్**

**డోర్నకల్,కురవి మే 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సోమవారం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, కురవి మండలంలో విస్తృతంగా పర్యటించారు.కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నీన్నపడ్డ వర్షానికి జరిగిన నష్టాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దు అని అన్ని రకాల ఆదుకుంటామని విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, అన్నారు.జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని వెంటనే నిబంధన ప్రకారం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, రానున్న రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మండల కేంద్రంలో వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ని ప్రారంభించారు రైతులకు వేగవంతమైన మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండలం చిలుక్కోడు రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు వారోత్సవాలలో కలెక్టర్ పాల్గొన్నారు.సోమవారం రోజున నుండి మే 9 వరకు వారం రోజులు రైతు వారోత్సవాలు జరుగుతాయని అందులో భాగంగానే రైతులకు సేంద్రియ ఎరువులు, నేచురల్ వ్యవసాయం వైపు ముగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్లు, పామ్ ఆయిల్ తదితర అంతర్ పంటల పై రైతులకు అవగాహన కల్పించి అవి వేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే 5, 6,7 మూడు రోజులు మెగా రైతు నేల నిర్వహించడం జరుగుతుందని, అందులో 150 స్టాల్స్ ను ఏర్పాటు చేసి రైతుల సౌకర్యార్థం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆ మూడు రోజులు జిల్లా నుండి ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 మధ్యలో ( 13) బస్సుల ద్వారా రైతులను తరలించడం జరుగుతుందని కావున జిల్లాలోని రైతులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారురైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు,రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నానో యూరియా, వాడకం, పామ్ ఆయిల్, డ్రోన్ టెక్నాలజీ, తదితర స్టాల్స్ ను పరిశీలించారు,ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారిని సరిత, శాస్త్రవేత్తలు ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, సంబంధిత గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం రైతులకు అన్ని విధాల సహాయం : విప్ రామచంద్రనాయక్

**కురవి,మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లాలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌తో కలిసి కురవి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.ఇటీవల వర్షాల వల్ల నష్టపోయిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించిన విప్, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంట వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. రవాణా ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు తదితర మౌలిక వసతులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. వర్షాల సూచనల నేపథ్యంలో ధాన్యం నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కురవి



మండల కేంద్రంలో వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్‌ను వారు ప్రారంభించారు. రైతులకు వేగవంతమైన, మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డోర్నకల్ మండలం చిలుక్కోడ రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. మే 4 నుండి 9 వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో సేంద్రియ వ్యవసాయం, నేచురల్ ఫార్మింగ్, అధిక లాభాలు అందించే వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్లు, పామ్ ఆయిల్ వంటి పంటలపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న మెగా రైతు మేళాలో 150 స్టాల్స్ ఏర్పాటు చేసి వివిధ వ్యవసాయ సాంకేతికతలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులను ప్రతిరోజూ ఉదయం ప్రత్యేక బస్సుల ద్వారా మేళాకు తరలించే ఏర్పాట్లు చేశామని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు నానో యూరియా వినియోగం, పామ్ ఆయిల్ సాగు, డ్రోన్ టెక్నాలజీ వంటి అంశాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సరిత, శాస్త్రవేత్తలు ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తహసీల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పీఎంజే జ్యువెల్లరీ షాపు దోపిడీ ఘటన స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు బాధితులకు పరామర్శ



**కరీంనగర్ టౌన్ మే 04(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలో ఉన్న పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఘటన స్థలాన్ని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కలిసి పరిశీలించారు. వారు సిబ్బంది, పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన సిబ్బందిని పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, దుండగులు జరిపిన కాల్పుల్లో సిబ్బంది గాయపడటం దురదృష్టకరమన్నారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తామని చెప్పారు. పోలీసులకు సమాచారం అందిన 510 నిమిషాల్లోనే ఘటన స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలతో దుండగుల కోసం గాలిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూపుతూ వ్యాఖ్యలు చేయడం పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని అన్నారు.డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ఇలాంటి సమయంలో ప్రతిపక్షాలు సంయమనం పాటించి బాధితులకు అండగా నిలవాల్సిందని అన్నారు. పోలీసు





యంత్రాంగం వేగంగా స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చిందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తూ దోపిడీదారులను త్వరగా పట్టుకోవాలని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీంలతో దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. పలు బృందాలను వివిధ ప్రాంతాలకు పంపి దుండగుల కోసం గాలిస్తున్నారని చెప్పారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, పులి కృష్ణ, కుంభాల రాజు కుమార్, జీడి రమేష్ తదితరులు ఉన్నారు.



# ఆలయ గోపుర కలశం బహూకరణ

**నడికూడ,మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం లోని ధర్మారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి భక్తుల నుండి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ నిర్మాణంలో భాగంగా పలువురు దాతలు తమ వంతు సహాయాన్ని అందిస్తూ భక్తి చాటుకుంటు న్నారు. పూర్వీకుల జ్ఞాపకార్థం గోపుర కలశం బహూకరణ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం ప్రోత్సాహంతో ప్రముఖ దాతలు అమల – దూలం వెంకటేష్ గౌడ్ దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. తమ తాతానానమ్మలైన స్వర్గీయ దూలం వీరక్క – దూలం పాపయ్య గౌడ్ జ్ఞాపకార్థం, వారి మనుమడు వెంకటేష్ గౌడ్ ఆలయ గోపురానికి అవసరమైన బంగారు కలశాన్ని బహూకరించారు.**దాతలకు కృతజ్ఞతలు** ఆలయ శోభను పెంచే విధంగా గోపుర కలశాన్ని అందజేసిన దూలం వెంకటేష్ గౌడ్ దంపతులను గోల్కొండ సదానందం, పల్లె వెంకన్న గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు. గౌడ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**నడికూడ,మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):**నడికూడ మండలం కంటాత్మకూర్, వరికోల్ గ్రామాల్లో మాదారం సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి .. ఈ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. గ్రామం సర్పంచ్ లు కొంగంటి తిరుపతి,కుమారస్వామి నాయకులు మల్లారెడ్డి, చిన్ని వ్యవసాయ అధికారి జై సింగ్ సొసైటీ సి ఈ ఓ రాజేందర్, మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా రాజశేఖర్.. గ్రూప్-1 ర్యాంకర్ బాధ్యతలు



**కల్లూరు, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీకి కమిషనర్‌గా సిహెచ్ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. జనగాం స్వస్థలమైన ఆయన నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి 2014లో పంచాయతీ సెక్రటరీగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రూప్-3లో రాష్ట్ర స్థాయిలో 51వ ర్యాంక్, గ్రూప్-2లో 8వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటుకున్నారు. తర్వాత గ్రూప్-1లో 272వ ర్యాంక్‌తో మున్సిపాలిటీ కమిషనర్‌గా ఎంపికయ్యారు. ట్రైనింగ్ సమయంలో పలు మున్సిపాలిటీలలో సేవలందించిన ఆయనకు ఇదే తొలి స్వతంత్ర పోస్టింగ్ కావడం విశేషం. రైతు కుటుంబం నుంచి వచ్చిన రాజశేఖర్ కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే చదువులో ముందంజ వేశారు. ఎటువంటి కోచింగ్ లేకుండానే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఆయన ప్రత్యేకత. మొదటి ఉద్యోగం సాధించిన అనంతరం మూడు సంవత్సరాలు సెలవు తీసుకుని గ్రూప్-1 పరీక్షకు సిద్ధమై విజయం సాధించారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో స్నేహితుల తో కలిసి హాస్టల్‌లో ఉంటూ కష్టపడి చదివారు. వారి సోదరి కూడా పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వారు కూడా పట్టుదలతో ఉన్నత స్థానాలకు చేరవచ్చని రాజశేఖర్ ప్రస్థానం నిరూపిస్తోంది. కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు పారదర్శక సేవలు అందిస్తానని అన్నారు. నేటి యువతకు ఆయన ప్రయాణం ఆదర్శంగా నిలుస్తోంది అనుటలో ఎటువంటి సందేహం లేదని కల్లూరు మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

- ఐటీడీఏ దర్బార్‌లో 15 వినతుల స్వీకరణ
- పట్టా పుస్తకాలు, ఉపాధిపై గిరిజనుల విజ్ఞప్తి



**ఏటూరునాగారం రూరల్, మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):** గిరిజన దర్బార్‌కు వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ యంత్రాంగం అధికారులను ఆదేశించింది. సోమవారం ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారుల ఆదేశాల మేరకు గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి. ప్రతాప్, డిప్యూటీ డైరెక్టర్ డి. జనార్ధన్ గిరిజనుల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనులు మొత్తం 15 దరఖాస్తులను సమర్పించారు. ప్రధానంగా భూమి హక్కులు, పట్టా పాస్ పుస్తకాల జారీ, ఉపాధి అవకాశాలు, వైద్య సహాయం, మౌలిక వసతులపై గిరిజనులు తమ సమస్యలను వివరించారు. వెంకటాపురం మండలం రామచంద్రపురం గ్రామస్థులు తమ సాగు భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో భూముల అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.

# మూగజీవాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట

## ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో మెరుపుదాడి బొల్లోరా వాహనం సీజ్

**ఏటూరునాగారం రూరల్, మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):** మూగజీవాలను కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న గో మాఫియాపై ఏటూరునాగారం పోలీసులు సోమవారం తెల్లవారుజామున మెరుపుదాడి చేపట్టి పశువులను రక్షించారు. ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఉదయం సుమారు 3.30 గంటల సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఋా 24ఒ 9408 బొల్లోరా వాహనాన్ని ఆపి పరిశీలించగా, అందులో పదికి పైగా మూగజీవాలను ఒకదానిపై ఒకటి కూర్చోబెట్టి, కాళ్లు చేతులు కట్టేసి అమానుషంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో పశువులను కబేళాలకు



అక్రమంగా తీసుకెళ్తున్నట్లు నిర్ధారించి వాహనాన్ని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో గో మాఫియా నిత్యం ఇలాంటి అక్రమ రవాణా ద్వారా పశువులను తరలిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనతో ప్రాంతంలో గో మాఫియా కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా గోసంరక్షకులు, పశు ప్రేమికులు మాట్లాడుతూ మూగజీవాలపై ఇలాంటి అమానుష చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తూ పశువులను అక్రమంగా తరలించే వారిపై కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. పట్టుకున్న మూగజీవాలకు పశు వైద్యాధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించి, సంరక్షణ కోసం రాంపూర్ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసిన గోల్కొండ సదానందం



**హైదరాబాద్, మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాను రాహుల్ దళిత అవుట్ సోర్సింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గోల్కొండ సదానందం సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా గోల్కొండ సదానందం జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా కలెక్టర్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వారు కొనియాడారు. **కీలక అంశాలపై చర్చ** సుమారు కొంతసేపు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ప్రధానంగా ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితులు, ప్రజల సమస్యలపై చర్చించారు. అవుట్ సోర్సింగ్ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కార్మికుల సంక్షేమం, ఈ రంగంలోని తాజా పరిణామాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి, దళిత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సంస్థ తరపున అందిస్తున్న సహకారం గురించి వివరించారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో గోల్కొండ సదానందంతో పాటు సంస్థకు చెందిన ప్రతినిధులు, ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# కొండపల్కలలో ఘనంగా హిందూ సమ్మేళనం: ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణకు పిలుపు

**మానకొండూరు/గంగిపల్లి,మే04 (పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీ రామ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో కొండపల్కల గ్రామంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హిందూ సమ్మేళన అధ్యక్షులు రంగు సంపత్ అధ్యక్షతన జరిగింది. వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో హిందూ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సభకు ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి, సనాతన సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భారతదేశం హిందుత్వం ఆధారంగా నిలిచిందని, దేశహితం కోసం ఆర్ఎస్ఎస్ శతాబ్ద కాలంగా సేవలందిస్తున్నదని తెలిపారు. సంఘం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని చెప్పారు. కుల, ప్రాంతీయ





భేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ సనకసనంద స్వామిజీ మాట్లాడుతూ “జై శ్రీరామ్” నినాదం హిందువుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. మహిళా వక్త గుత్తికొండ రమాదేవి మాట్లాడుతూ పురాతన కాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ద్వారా ధర్మం, సంస్కృతి తరతరాలకు చేరేదని, ప్రస్తుతం అది తగ్గిపోవడంతో ఆ విలువలు మరుగున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వ్యవస్థను కాపాడడంలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. హిందూ సమ్మేళనం విజయవంతం కావడానికి కృషి చేసిన కమిటీ సభ్యులను రంగు సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కొండపల్కల, గంగిపల్లి, చెంజర్ల, పెద్దూరుపల్లి, నిజాయితిగూడం, గట్టుద్దెనపల్లి, ఖాదర్గూడెం గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బొజ్జ రాజ్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ సానుభూతి వ్యక్తం

**తిమ్మాపూర్,మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన ఈనాడు రిపోర్టర్ బొజ్జ రాజ్ కుమార్ ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన ఘటనపై మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మృతిపై ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ఓదార్పు తెలిపారు. చిన్నారులను అక్కున చేర్చుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టం సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, పోరండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు చింతలపల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ అసోద శ్రీనివాస్, పార్టీ నాయకులు ఆరేపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, పోలు రాములు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యవర్గ సభ్యునిగా మామిండ్ల సురేష్ నియామకం



**హనుమకొండ, మే 04(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూతన నియామకాలు జరిగాయి. పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డితో సంప్రదించి ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యుల జాబితాను ఖరారు చేశారు. **పార్టీ విధేయతకు గుర్తింపు** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, 31వ డివిజన్ (న్యూ శాయంపేట)కు చెందిన మామిండ్ల సురేష్ పార్టీ పట్ల చూపిస్తున్న అంకితభావానికి తగిన గుర్తింపు లభించింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం, ఆయనను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగా నియమించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పీసీసీ వెల్లడించింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు మామిండ్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం కల్పించిన బి. మహేష్ కుమార్ గౌడ్ (టీపీసీసీ అధ్యక్షులు)నాయిని రాజేందర్ రెడ్డి (వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే) ఎంగల వెంకట్ రామ్ రెడ్డి (డీసీసీ అధ్యక్షులు) కడియం కావ్య (వరంగల్ ఎంపీ) మరియు కాంగ్రెస్ నాయకులు భట్టి శ్రీనివాస్, ఈవి శ్రీనివాస్, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆశయాల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వీవో భవనాలకు భూమిపూజలు: మొలంగూర్‌లో అంబలి కేంద్రం ప్రారంభం



**శంకరపట్నం,మే04(పీసీడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండలం ముత్తారం, ధర్మారం, ఆముదాలపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న వీవో భవనాల నిర్మాణ పనులకు మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మహిళల అభివృద్ధి దిశగా ప్రభుత్వం వీవో భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘ సభ్యులు సమావేశాలు నిర్వహించేందుకు, కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువుకంటే ముందుగానే పూర్తి చేసి





ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ మారవేణి రాజయ్య, ధర్మారం సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, ఆముదాలపల్లి సర్పంచ్ తాళ్లపల్లి మొగిలి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, నాయకులు బండారు తిరుపతి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, కనకం రవీందర్, దేవునూరి కిష్టయ్య, అమ్ముల ఓదెలు, దుర్గం తిరుపతి, గొట్టె మధు, కె. జంపయ్య, పడాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో మోరె గణేశ్ ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వేసవి వేడిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువత ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం!

**● దీదీ అరాచక పాలనకు చరమగీతం.. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభంజనం ● ముగ్గురు మంత్రులున్నా రైతన్నకు కన్నీళ్లే.. 48 గంటల్లో ధాన్యం కొనాలి! ● మహిళా బిల్లును అడ్డుకునే కుట్ర.. ప్రతిపక్ష నేతవి చిన్నపిల్లల చేష్టలు ● సెప్టెంబర్ 10న మోదీ సభకు చీమల దండులా కదిలిరావాలి: మెదక్ ఎంపీ రఘునందన్‌రావు.**

**ఖమ్మం, ప్రతినిధి మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో సోమవారం రెస్ట్ ఇన్ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రైతుల కన్నీళ్లు తుడిచే నాథుడే లేడన్నారు. మరోవైపు దేశ రాజకీయాల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోందని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో విస్తరించిన ఎన్డీఏ హవా.. త్వరలోనే తెలంగాణలోనూ కనిపిస్తుందని స్పష్టం చేశారు. అంగ, వంగ, కళింగ రాజ్యాలతో పాటు కాకతీయుల గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. **జనసంఘ్ ఆవిర్భావం.. 'దేశమే ప్రథమం'** స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పాలనను వ్యతిరేకిస్తూ స్వతంత్ర భారతానికి బలమైన రాజకీయ పార్టీ అవసరమన్న ఉద్దేశ్యంతోనే భారతీయ జనసంఘ్ ఆవిర్భవించిందని ఎంపీ రఘునందన్‌రావు గుర్తుచేశారు. 'దేశం కోసం పార్టీ, పార్టీ తర్వాతే వ్యక్తి' అనే నినాదంతో కలకత్తా (పశ్చిమ బెంగాల్) గడ్డపైనే పార్టీ పునాదులు పడ్డాయన్నారు. ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలన్న ఉన్నతమైన ఆశయంతో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి క్యాబినెట్‌ను సైతం జనసంఘ్ ధైర్యంగా ఎదిరించి నిలబడిందని ఆయన వివరించారు. **దీదీ అరాచకాలపై సమరం.. దేశవ్యాప్తంగా ఎన్డీఏ హవా** పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ సాగిస్తున్న గూండాగిరీ, అరాచక పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. తొమ్మిది నెలల గర్భిణిని బలితీసుకున్న అరాచక శక్తులను, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను అడ్డుకుంటున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. నాడు కేవలం మూడు స్థానాలతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు బెంగాల్‌లో అధికారానికి చేరువవుతోందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి నేడు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అసోం, పుదుచ్చేరిలలో అధికారాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో తమిళనాడులో టీవీకే (విజయ్) పార్టీతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, కేరళలో పాగా వేయడం తథ్యమన్నారు. **విపక్షాల కుట్రలు.. ప్రతిపక్ష నేత తీరు శోచనీయం** పార్లమెంటులో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ఎంపీ తీవ్రంగా తప్పుబట్టారు. మోదీ ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకువచ్చిన రాజ్యాంగంలోని 131వ సవరణ (మహిళా రిజర్వేషన్ బిల్లు), డీలిమిటేషన్ బిల్లులను ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకునే కుట్ర చేశాయన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ.. కీలకమైన దేశ సమస్యలపై మాట్లాడకుండా తన నాయనమ్మ, కుక్కల భయం గురించి చిన్నపిల్లల చేష్టలతో మాట్లాడటం, మైకుల వద్ద అసభ్యంగా ప్రవర్తించడం ఆయన అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు. **ఖమ్మం రైతుల కష్టాలు.. కొనుగోలు కేంద్రాల్లో దందా** నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, తాను



స్వయంగా పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నానని ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను అడుగడుగునా దోచుకుంటున్నారని ఆరోపించారు. గన్నీ బ్యాగులు, ట్రిప్ షీట్లు ఇవ్వాలన్నా.. కాంటా వేయడానికి, లారీలు పంపడానికి యథేచ్ఛగా రైతుల నుంచి పైసలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆరుగాలం శ్రమించిన రైతులు వడ్లు, మొక్కజొన్న రాశుల మీద పడి కన్నీరు పెడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. **ముగ్గురు మంత్రులున్నా శూన్యం.. 48 గంటల్లో ధాన్యం కొనాలి!** రాష్ట్ర క్యాబినెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఒరిగిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. ఒకరు పైసల మంత్రి (ఆర్థిక), ఒకరు వ్యవసాయ మంత్రి, ఇంకొకరు భూముల మంత్రి (రెవెన్యూ) ఉన్నప్పటికీ.. కనీసం వ్యవసాయ శాఖ మంత్రి వచ్చి రైతులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఈ రైతుల ఉసురు తగిలితే ప్రభుత్వం కూలిపోవడం




ఖాయమని హెచ్చరించారు. రాబోయే 48 గంటల్లోగా తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. **కాషాయ ప్రభంజనం.. మే 10న మోదీ సభకు తరలిరావాలి** దేశ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తెలంగాణలో ఎగరబోయేది కాషాయ జెండానే అని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. మీడియా సమావేశం జరుగుతున్న హోటల్‌లో కావాలనే ఏసీలు, ఫ్యాన్లు నిలిపివేసి చీకట్లో ఉంచినా.. తమ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తేల్చిచెప్పారు. మే 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ జరగనుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు చీమల దండులా స్వచ్ఛందంగా కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ ఉదయ ప్రతాప్ ,వాకధాని పుల్లారావు యాదవ్, రుద్ర ప్రదీప్,, నాయుడు రాఘవరావు, నాయకులు చిలుకూరు రమేష్, ఇవి రమేష్, వక్కలంక సుబ్రహ్మణ్యం, పమ్మి అనిత, విజయ రాజు, మందడం సుబ్బారావు, మారుతి బాబురావు, బొబ్బ భాగ్యరెడ్డి, పాల్గొన్నారు.

---

## "గెట్ టు గెదర్" సినిమా ప్రారంభం: పూజా కార్యక్రమం ఘనంగా





**తిమ్మాపూర్,మే04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాకు చెందిన యువ దర్శకుడు కార్తీక్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న "గెట్ టు గెదర్" చిత్రానికి సోమవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో, హీరోయిన్‌లతో పాటు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్ రాజు, తిమ్మాపూర్ మరియు మహాత్మా నగర్ గ్రామాల సర్పంచులు గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, నోముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యంగా ఉంటేనే రైతుకు ఐశ్వర్యం!

**● నేలతల్లే మన ప్రాణం.. ● నేలతల్లి ఆరోగ్యంపైనే అధిక పంట దిగుబడి ● ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చింతపర్తిలో రైతులకు అవగాహన**

**● మట్టి పరీక్ష పత్రాల పంపిణీ, సేంద్రియ సాగు దిశగా అడుగులు**

**ఖమ్మం ప్రతినిధి, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేల ఆరోగ్యంగా ఉంటేనే రైతుకు ఐశ్వర్యం అని ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి అన్నారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం చింతగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా రైతన్నలకు సాగుపై కీలక అవగాహన కల్పించారు. నేలతల్లి ఆరోగ్యంపైనే పంట దిగుబడి ఆధారపడి ఉంటుందని, విచక్షణారహితంగా రసాయనిక ఎరువులు వాడి భూమిని నిస్సారం చేయవద్దని అధికారులు ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు. **భూమికి ఊపిరి.. పచ్చిరొట్ట ఎరువులు :** పంట పండించే ముందే భూమికి బలాన్నిచ్చే వేసవి దుక్కుల ప్రాధాన్యతను అధికారులు వివరించారు. ఎండా కాలంలో లోతుగా దుక్కులు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను, అలాగే భూమిలో సేంద్రియ






కర్బనాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువుల సాగు ఎంత అవసరమో రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడిని ఎలా సాధించవచ్చో వివరించి వారిలో సాగుపై నమ్మకాన్ని నింపారు. **అందించిన మట్టి పరీక్ష**





**ఫలితాల పత్రాలు :** ఈ కార్యక్రమంలో భాగంగా, గతంలో రైతుల పొలాల నుండి సేకరించిన మట్టి నమూనాల పరీక్షా ఫలితాలను రైతులకు అందజేశారు. ఏ నేలలో ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయి, ఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలి అనే అంశాలపై భూసార పరీక్షా కార్డుల ద్వారా అవగాహన కల్పించారు. తమ చేను బలం ఏంటో తెలుసుకున్న రైతులు ఈ దిశగా ప్రభుత్వ కృషిని అభినందించారు. కార్యక్రమంలో గణేశ్వరం సర్పంచ్ తమ్మినేని నాగేశ్వరరావు, ప్రముఖ రైతు నాయకులు మెంటెం రామారావు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# ప్రెస్‌క్లబ్ పారదర్శకతకు ఎన్నికలు నిర్వహించండి

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అక్రమాలపై ఫిర్యాదు**

**అవకతవకలకు తావులేకుండా అక్రిడిటేషన్లు కేటాయించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకరకు టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాలు**

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్ దివాకర**

**చర్యల నిమిత్తం డీపీఆర్వో, డీసీవోకు ఆదేశాలు**

**ఖమ్మం ప్రతినిధి, మే 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై ఆడిటింగ్ చేపట్టడంతో పాటు ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా సాగేందుకు ఎన్నికలు నిర్వహించాలని అలాగే అవకతవకలకు తావులేకుండా అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843), ఖమ్మం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరకు సోమవారం వినతిపత్రాలు సమర్పించింది. గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఓ రెండు యూనియన్లకు సంబంధించిన జర్నలిస్టులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా చేస్తున్నారని తెలిపింది. ప్రెస్ మీట్ నిర్వాహకుల వివరాలు, ఆదాయం, ఖర్చులు వాటికి సంబంధించిన బిల్స్ చూపకుండా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. ప్రశ్నించిన వారిని టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్ ను భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించింది. జర్నలిస్టు వృత్తికే మచ్చ తెస్తున్న ఇటువంటి వ్యవహారాలపై చర్యలు



తీసుకోవాలని కోరింది. క్లబ్ నియమ నిబంధనల మేరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిటింగ్ చేయాల్సిందిగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ పై గుత్తాధిపత్యం చెలాయిస్తున్నవారు చివరకు కలెక్టర్ కు ప్రెస్ క్లబ్ పై ఉన్న అధికారమేంటని.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వరకు పరిస్థితి వచ్చిందని టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ బృందం కలెక్టర్ దృష్టికి తెచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ సక్రమంగా సాగాలంటే ఆడిటింగ్ ప్రక్రియ చేపట్టడంతో పాటు నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే అక్రిడిటేషన్ ల కేటాయింపులో అవకతవకలకు తావు లేకుండా చూడాలని కోరింది. అనర్హులు ఏ ఒక్కరికీ అక్రిడిటేషన్ కేటాయించొద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని



టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి చేసింది. నిబంధనల పేరుతో పెద్ద పత్రికలను ఇబ్బందులు పెట్టొద్దని, రకరకాల సర్టిఫికెట్ల పేరుతో అక్రిడిటేషన్ లలో కోత విధించొద్దని కోరింది. డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సైతం తీసుకువెళ్లినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి చెప్పారు. స్పందించిన కలెక్టర్ డీపీఆర్వో, డీసీవోలకు చర్యల నిమిత్తమై ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, మధుశ్రీ, జానీపాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి మాధవరావు, ఎన్. రామచంద్రమూర్తి, ఫయాజ్, అర్షద్, పాషా, గణేష్, కొరకొప్పుల రాంబాబు, గోపి, కిరణ్, డి. రవికుమార్, ఉప్పలయ్య, వి. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. క 'జై హనుమాన్'లో కన్నడ స్టార్, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ హనుమంతుడుగా చేస్తున్న విషయం తెలిసిందే. రిషబ్ శెట్టి లాంటి పవర్‌ఫుల్ పర్ఫార్మర్‌కు తోడు అక్షయ్ ఖన్నా వంటి వెర్సటైల్ యాక్టర్ తోడవ్వడం సినిమాకు పెద్ద అసెట్ కానుంది. ప్రశాంత్ వర్మ విజన్ ప్రకారం, ఈ యూనివర్స్‌లో ప్రతి పాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది, కాబట్టి అక్షయ్ ఖన్నా రోల్ కూడా కథను మలుపు తిప్పేలా ఉంటుందని టాక్. మొత్తానికి ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను పాన్-ఇండియా లెవల్‌లో స్టాం÷-రగ్‌గా బిల్డ్ చేస్తున్న తీరు చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమనిపిస్తోంది. 'జై హనుమాన్'లో అక్షయ్ ఖన్నా రోల్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

--------------------

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్



దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ఫ్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్‌ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్‌తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్‌గా రామ్‌కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ఫ్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్‌గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్‌లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్‌ను మార్చుకోవాలని చూస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న త్రిష





సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. సాధారణంగా సెలబ్రిటీలు తిరుమలకు వెళ్లడం కొత్తేమీ కాదు. అయితే ఈసారి త్రిష పర్యటన ప్రత్యేకంగా మారడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఆమె పుట్టినరోజు కావడం, మరొకటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇదే రోజున వెలువడటం. తిరుమలలో త్రిష దర్శనానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చినట్లు కొందరు భావిస్తుండగా, మరికొందరు దీని వెనుక రాజకీయ కోణం కూడా ఉందని అంటున్నారు. ఇటీవల తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేసింది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో ఈ పార్టీకి అనుకూల ఫలితాలు రావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ విజయాన్ని కోరుకుంటూ త్రిష తిరుమలకు వచ్చిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఇక గత కొంతకాలంగా విజయ్, త్రిష మధ్య వ్యక్తిగత సంబంధంపై కూడా రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య త్రిష ఈ సమయంలో తిరుమల రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే మరోవైపు, ఇది పూర్తిగా వ్యక్తిగత ఆధ్యాత్మిక పర్యటన మాత్రమేనని కొందరు అభిప్రాయ పడుతున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం కోసం త్రిష తిరుమలకు వచ్చిందని, ఇందులో ఇతర అర్థాలు వెతకాల్సిన అవసరం లేదని అంటున్నారు. మొత్తానికి తమిళనాడు ఎన్నికల ఫలితాల ఉత్కంఠ మధ్య త్రిష తిరుమల పర్యటన ట్రెండింగ్ టాపిక్‌గా మారింది. ఇక విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఈ ఎన్నికల్లో ఎలా ప్రదర్శన చేస్తుందో మరికొన్ని గంటల్లో స్పష్టత

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక


ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ వీఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.




## కెనడా షోలో దిల్జీత్‌కు ఖలిస్థానీ సెగ.. ప్రదర్శన ఆపి స్ట్రాంగ్ వార్నింగ్



ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు దిల్జీత్ దోసాంజ్‌కు కెనడాలో చేదు అనుభవం ఎదురైంది. తన 'ఆరా టూర్'లో భాగంగా కెనడాలోని కాల్గరీలో నిర్వహిస్తున్న సంగీత కచేరీలో కొందరు ప్రేక్షకులు ఖలిస్థాన్ అనుకూల జెండాలు ప్రదర్శించడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రదర్శనను మధ్యలోనే ఆపి, జెండాలు ఊపుతున్న వారిని ఉద్దేశించి ఘాటుగా స్పందించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.షో జరుగుతుండగా కొందరు ఖలిస్థాన్ జెండాలు ఊపడం గమనించిన దిల్జీత్ వెంటనే పాట ఆపేశాడు. నిర్వాహకులను పిలిచి, ఆ వ్యక్తులను వేదిక నుంచి బయటకు పంపాలని ఆదేశించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనపై వస్తున్న విమర్శలకు సమాధానమిచ్చాడు. "నేను ఏ వేదికపైకి వెళ్లినా పంజాబ్ గురించి, దాని సమస్యల గురించే మాట్లాడతాను. గతేడాది 'కౌన్ బనేగా కరోడ్‌పతి' (కేబీసీ) షోకు వెళ్ళింది కూడా పంజాబ్ కోసమే. జాతీయ మీడియా పంజాబ్ గురించి మాట్లాడటం లేదంటారు, అందుకే నేను అక్కడికి వెళ్లి పంజాబ్ సమస్యలను ప్రస్తావించాను" అని స్పష్టం చేశాడు.



## ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.